24-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - ఈ జ్ఞానము మిమ్మల్ని శీతలముగా తయారుచేస్తుంది, ఈ జ్ఞానముతో కామ-క్రోధాల అగ్ని సమాప్తమైపోతుంది, భక్తితో ఆ అగ్ని సమాప్తమవ్వదు"**

**ప్రశ్న:-** స్మృతిలో ముఖ్యమైన శ్రమ ఏమిటి?

**జవాబు:-** తండ్రి స్మృతిలో కూర్చునే సమయములో దేహము కూడా గుర్తుకు రాకూడదు. ఆత్మాభిమానిగా అయి తండ్రిని స్మృతి చేయండి, ఇందులోనే శ్రమ ఉంది, ఇందులోనే విఘ్నాలు కలుగుతాయి ఎందుకంటే అర్ధకల్పము దేహాభిమానులుగా ఉన్నారు. భక్తి అంటేనే దేహము యొక్క స్మృతి.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సాంగత్య దోషము నుండి స్వయాన్ని చాలా-చాలా సంభాళించుకోవాలి. ఎప్పుడూ పతితుల సాంగత్యములోకి రాకూడదు. సైలెన్స్ బలముతో ఈ సృష్టిని పావనముగా తయారుచేసే సేవ చేయాలి.
2. డ్రామాను మంచి రీతిలో అర్థం చేసుకుని హర్షితముగా ఉండాలి. తమ సర్వస్వాన్ని కొత్త ప్రపంచము కొరకు ట్రాన్స్ఫర్ చేసుకోవాలి.

**వరదానము:- తండ్రి ద్వారా సఫలతా రూపీ తిలకాన్ని ప్రాప్తి చేసుకునే సదా ఆజ్ఞాకారీ, హృదయ సింహాసనాధికారీ భవ**

భాగ్యవిధాత అయిన తండ్రి ప్రతి రోజు అమృతవేళ తమ ఆజ్ఞాకారీ పిల్లలకు సఫలత యొక్క తిలకాన్ని దిద్దుతారు. ఆజ్ఞాకారులైన బ్రాహ్మణ పిల్లలు ఎప్పుడూ కష్టము లేక శ్రమ అన్న పదాలను నోటి నుండి ఏమిటి, సంకల్పములో కూడా తీసుకురాలేరు. వారు సహజయోగిగా అవుతారు. అందుకే ఎప్పుడూ నిరుత్సాహపడకండి, సదా హృదయ సింహాసనాధికారులుగా అవ్వండి, దయార్ద్ర హృదయులుగా అవ్వండి. అహం భావాన్ని మరియు అనుమానపు భావాన్ని సమాప్తము చేయండి.

**స్లోగన్:- విశ్వ పరివర్తన యొక్క డేట్ గురించి ఆలోచించకండి, స్వ పరివర్తన యొక్క ఘడియను ఫిక్స్ చేసుకోండి.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

పవిత్రతా పర్సనాలిటీతో సంపన్నమైన రాయల్ ఆత్మలు ఎవరైతే ఉన్నారో వారిని సభ్యతా దేవీలు అని అంటారు. వారిలో క్రోధమనే వికారము యొక్క అపవిత్రత కూడా ఉండదు. క్రోధము యొక్క సూక్ష్మ రూపాలైన ఈర్ష్య, ద్వేషము, అయిష్టము అనేవి ఒకవేళ లోపల ఉన్నట్లయితే అవి కూడా అగ్ని వంటివి, అవి లోలోపలే కాల్చేస్తాయి. బయటకు ఎరుపుగా, పచ్చగా ఉండరు, కానీ నల్లగా ఉంటారు. కనుక ఇప్పుడు ఈ నలుపుదనాన్ని సమాప్తము చేసి సత్యముగా మరియు స్వచ్ఛముగా అవ్వండి.

25-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - తండ్రి యొక్క పిల్లలైన మీరు యజమానులు, మీరేమీ తండ్రి వద్ద శరణు తీసుకోలేదు, బిడ్డ ఎప్పుడూ తండ్రి వద్ద శరణు తీసుకోరు"**

**ప్రశ్న:-** ఏ విషయాన్ని సదా స్మరణ చేస్తూ ఉన్నట్లయితే మాయ విసిగించదు?

**జవాబు:-** మేము తండ్రి వద్దకు వచ్చాము, వారు మా బాబా కూడా, శిక్షకుడు కూడా, సద్గురువు కూడా, కానీ వారు నిరాకారుడు. నిరాకారీ ఆత్మలైన మమ్మల్ని చదివించేవారు నిరాకారుడైన బాబా, ఈ విషయాన్ని బుద్ధిలో స్మరణ చేస్తూ ఉన్నట్లయితే సంతోషము యొక్క పాదరసము ఎక్కి ఉంటుంది, అప్పుడిక మాయ విసిగించదు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సినిమా నరకములోకి వెళ్ళే ద్వారము, అందుకే సినిమా చూడకూడదు. స్మృతియాత్ర ద్వారా పావనముగా అయి ఉన్నత పదవిని పొందాలి, ఈ పాత ప్రపంచముపై మనస్సు పెట్టుకోకూడదు.
2. మనసా, వాచా, కర్మణా ఎవ్వరికీ దుఃఖాన్ని ఇవ్వకూడదు. అందరి చెవులలో మధురాతి, మధురమైన విషయాలను వినిపించాలి, అందరికీ తండ్రి స్మృతిని కలిగించాలి. బుద్ధియోగాన్ని ఒక్క తండ్రితో జోడింపజేయాలి.

**వరదానము:- స్మృతి యొక్క స్విచ్‌ను ఆన్ చేసి క్షణములో అశరీరి స్థితిని అనుభవము చేసే ప్రీతి బుద్ధి భవ**

ఎక్కడైతే ప్రభు ప్రీతి ఉంటుందో, అక్కడ అశరీరిగా అవ్వడమనేది ఒక్క క్షణకాలపు ఆట వంటిది. ఏ విధంగా స్విచ్ ఆన్ చేయగానే అంధకారము సమాప్తమైపోతుందో అలా ప్రీతి బుద్ధి కలవారిగా అయి స్మృతి రూపీ స్విచ్‌ను ఆన్ చేసినట్లయితే దేహము మరియు దైహిక ప్రపంచపు స్మృతి యొక్క స్విచ్ ఆఫ్ అయిపోతుంది. ఇది ఒక్క క్షణకాలపు ఆట. మీ నోటితో బాబా అని అనడానికి కూడా సమయము పడుతుంది కానీ స్మృతిలోకి తీసుకురావడానికి సమయము పట్టదు. ఈ బాబా అన్న పదమే పాత ప్రపంచాన్ని మర్చిపోయేందుకు ఆత్మిక బాంబు.

**స్లోగన్:- దేహ భానము అనే మట్టి యొక్క భారము నుండి అతీతముగా ఉన్నట్లయితే డబుల్ లైట్ ఫరిశ్తాగా అవుతారు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

సత్యత ఉంది అన్నదానికి పరిశీలన ఏమిటంటే సంకల్పాలు, మాటలు, కర్మలు, సంబంధ-సంపర్కాలు అన్నింటిలోనూ దివ్యత యొక్క అనుభూతి కలగటము. కొందరు అంటారు - నేనైతే సదా సత్యమే మాట్లాడుతాను. కానీ మాటలలో మరియు కర్మలలో ఒకవేళ దివ్యత లేనట్లయితే ఇతరులకు మీ సత్యము, సత్యముగా అనిపించదు, అందుకే సత్యతా శక్తితో దివ్యతను ధారణ చెయ్యండి. ఏది సహనము చెయ్యాల్సి వచ్చినా కానీ గాభరాపడకండి. సత్యము సమయము వచ్చినప్పుడు దానంతటదే నిరూపణ అవుతుంది.

26-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు తండ్రి చేయి పట్టుకున్నారు, మీరు గృహస్థ వ్యవహారములో ఉంటూ కూడా తండ్రిని స్మృతి చేస్తూ-చేస్తూ తమోప్రధానము నుండి సతోప్రధానముగా అవుతారు"**

**ప్రశ్న:-** పిల్లలైన మీలో ఏ ఉల్లాసము ఉండాలి? సింహాసనాధికారులుగా అయ్యేందుకు విధి ఏమిటి?

**జవాబు:-** సదా ఉల్లాసము ఉండాలి - జ్ఞాన సాగరుడైన తండ్రి మనకు ప్రతి రోజూ జ్ఞాన రత్నాలతో పళ్ళాలను నింపి-నింపి ఇస్తున్నారు. ఎంతగా యోగములో ఉంటారో అంతగా బుద్ధి కాంచనముగా అవుతూ ఉంటుంది. ఈ అవినాశీ జ్ఞాన రత్నాలే మీతోపాటూ వస్తాయి. సింహాసనాధికారులుగా అవ్వాలంటే తల్లి-తండ్రిని పూర్తిగా ఫాలో చేయండి. వారి శ్రీమతమనుసారముగా నడవండి, అలాగే ఇతరులను కూడా మీ సమానముగా తయారుచేయండి.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. దేహ రహితుడైన, విచిత్రుడైన తండ్రి పట్ల ప్రేమను పెట్టుకోవాలి. ఏ దేహధారుల నామ-రూపాలలోనూ బుద్ధిని చిక్కుకోనివ్వకూడదు. మాయ చెంపదెబ్బ తగలకుండా సంభాళించుకోవాలి.
2. ఎవరైతే జ్ఞాన విషయాలను కాకుండా వేరే విషయాలను వినిపిస్తారో వారి సాంగత్యము చేయకూడదు. ఫుల్ పాస్ అయ్యేందుకు పురుషార్థము చేయాలి. ముళ్ళను పుష్పాలుగా తయారుచేసే సేవను చేయాలి.

**వరదానము:- "ఒక్క తండ్రి తప్ప మరెవ్వరూ లేరు" ఈ స్మృతి ద్వారా బంధనముక్త, యోగయుక్త భవ**

ఇప్పుడు ఇది ఇంటికి వెళ్ళే సమయం, అందుకే బంధనముక్తులుగా మరియు యోగయుక్తులుగా అవ్వండి. బంధనముక్తులు అనగా లూజ్ డ్రెస్, టైట్ డ్రెస్ కాదు. ఆర్డర్ లభించగానే క్షణంలో వెళ్ళిపోవాలి. ఇటువంటి బంధనముక్తమైన, యోగయుక్తమైన స్థితి యొక్క వరదానాన్ని ప్రాప్తి చేసుకునేందుకు సదా ఈ ప్రతిజ్ఞ స్మృతిలో ఉండాలి - "ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు". ఎందుకంటే ఇంటికి వెళ్ళేందుకు మరియు సత్యయుగీ రాజ్యంలోకి వచ్చేందుకు ఈ పాత శరీరాన్ని వదలాల్సి ఉంటుంది. కావున చెక్ చేసుకోండి - ఈ విధంగా ఎవర్రెడీగా అయ్యారా లేక ఇప్పటివరకు ఇంకా ఏమైనా తాళ్ళు బంధింపబడి ఉన్నాయా? ఈ పాత వస్త్రము టైట్‌గా అయితే లేదు కదా?

**స్లోగన్:- వ్యర్థ సంకల్పాల రూపీ ఎక్స్‌ట్రా భోజనము చేయకుండా ఉంటే అధిక బరువుతో వచ్చే అనారోగ్యాల నుండి రక్షింపబడతారు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

తండ్రికి అన్నింటికంటే మంచిగా అనిపించే విషయము సత్యత, అందుకే భక్తిలో కూడా - గాడ్ ఈజ్ ట్రూత్ (భగవంతుడు సత్యము) అని అంటారు. అన్నింటికంటే ప్రియమైన వస్తువు సత్యత ఎందుకంటే ఎవరిలోనైతే సత్యత ఉంటుందో వారిలో స్వచ్ఛత ఉంటుంది, వారు క్లీన్ మరియు క్లియర్‌గా (స్వచ్ఛము మరియు స్పష్టము) గా ఉంటారు. కనుక సత్యత యొక్క విశేషతను ఎప్పుడూ వదలకండి. సత్యతా శక్తి ఒక లిఫ్ట్‌లా పని చేస్తుంది.

27-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీ నావను తీరానికి చేర్చేందుకు నావికుడు వచ్చారు, మీరు తండ్రితో సత్యముగా ఉన్నట్లయితే నావ ఊగిసలాడుతుంది కానీ మునగలేదు"**

**ప్రశ్న:-** తండ్రి స్మృతి పిల్లలకు యథార్థముగా ఉండకపోవడానికి ముఖ్యమైన కారణము ఏమిటి?

**జవాబు:-** సాకారములోకి వస్తూ-వస్తూ ఈ విషయాన్ని మర్చిపోయారు - ఆత్మనైన నేను నిరాకారిని మరియు నా తండ్రి కూడా నిరాకారియే అని, సాకారములో ఉన్న కారణముగా సాకారములో ఉన్నవారి స్మృతి సహజముగా కలుగుతుంది. దేహీ-అభిమానులుగా అయి స్వయాన్ని బిందువుగా భావిస్తూ తండ్రిని స్మృతి చేయడము - ఇందులోనే శ్రమ ఉంది.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. తండ్రి ద్వారా భక్తుడు అన్న టైటిల్ లభించేలాంటి కర్మలేవీ చేయకూడదు. సందేశకులుగా అయి అందరికీ తండ్రిని మరియు వారసత్వాన్ని స్మృతి చేయాలి అన్న సందేశాన్ని ఇవ్వాలి.
2. ఈ పాత ప్రపంచములో ఎటువంటి ప్రశాంతత లేదు, ఇది ఛీ-ఛీ ప్రపంచము, దీనిని మర్చిపోతూ వెళ్ళాలి. ఇంటిని స్మృతి చేయడముతో పాటు పావనముగా అయ్యేందుకు తండ్రిని కూడా తప్పకుండా స్మృతి చేయాలి.

**వరదానము:- ప్రవృత్తిలో ఉంటూ పర-వృత్తిలో ఉండే నిరంతర యోగీ భవ**

నిరంతర యోగిగా అయ్యేందుకు సహజ సాధనము - ప్రవృత్తిలో ఉంటూ పర-వృత్తిలో ఉండడము. పర-వృత్తి అనగా ఆత్మిక రూపము. ఎవరైతే ఆత్మిక రూపములో స్థితులై ఉంటారో, వారు సదా అతీతముగా మరియు తండ్రికి ప్రియముగా అవుతారు. ఏమి చేసినా సరే ఎలా అనుభవమవుతుందంటే - మేము పని చేయలేదు కానీ ఆట ఆడాము. కావున ప్రవృత్తిలో ఉంటూ ఆత్మిక రూపములో ఉండటము ద్వారా అన్నీ ఆటలా సహజముగా అనుభవమవుతాయి. బంధనముగా అనిపించదు. కేవలం స్నేహము మరియు సహయోగముతోపాటు శక్తిని కూడా జోడించినట్లయితే హై జంప్ చేస్తారు.

**స్లోగన్:- బుద్ధి యొక్క సూక్ష్మత మరియు ఆత్మ యొక్క తేలికదనమే బ్రాహ్మణ జీవితము యొక్క పర్సనాలిటీ.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

శక్తులు ధైర్యము ఉంచితే సర్వశక్తివంతుని సహాయము లభిస్తుంది. సింహాలు ఎప్పుడూ ఎవరికీ భయపడవు, నిర్భయముగా ఉంటాయి. ఏమవుతుందో తెలియదు... అన్న భయము కూడా ఉండదు! సత్యత యొక్క శక్తి స్వరూపులుగా అయి నషాతో మాట్లాడండి, నషాతో చూడండి. మేము ఆల్మైటీ గవర్నమెంట్ యొక్క అనుచరులము, ఈ స్మృతితో అయథార్థాన్ని యథార్థములోకి తీసుకురావాలి. సత్యాన్ని ప్రసిద్ధము చెయ్యాలి, దాచిపెట్టకూడదు, కానీ సత్యతతో కూడిన మాటలలో మధురత మరియు సభ్యత అవసరము.

28-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీరు చాలా అదృష్టవంతులు ఎందుకంటే మీకు తండ్రి స్మృతి తప్ప వేరే చింతలేమీ లేవు, ఈ తండ్రికైతే ఎంతైనా చాలా ఆలోచనలు నడుస్తాయి"**

**ప్రశ్న:-** తండ్రి వద్ద సుపుత్రులైన పిల్లలెవరైతే ఉన్నారో, వారి గుర్తులు ఏమిటి?

**జవాబు:-** వారు అందరి బుద్ధియోగాన్ని ఒక్క తండ్రితో జోడింపజేస్తూ ఉంటారు, సేవాధారులుగా ఉంటారు. మంచి రీతిలో చదువుకుని ఇతరులను చదివిస్తారు. తండ్రి హృదయాన్ని అధిరోహించి ఉంటారు. ఇటువంటి సుపుత్రులైన పిల్లలే తండ్రి పేరును ప్రఖ్యాతం చేస్తారు. ఎవరైతే పూర్తిగా చదువుకోరో, వారు ఇతరులను కూడా పాడు చేస్తారు. ఇది కూడా డ్రామాలో నిశ్చితమై ఉంది.

**పాట:- తల్లిదండ్రుల ఆశీర్వాదాలను తీసుకోండి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. పరచింతనతో కూడిన సంభాషణతో వాతావరణాన్ని పాడు చేయకూడదు. ఏకాంతములో కూర్చొని సత్యాతి-సత్యమైన ప్రేయసులుగా అయి తమ ప్రియుడిని స్మృతి చేయాలి.
2. మీతో మీరు ప్రతిజ్ఞ చేసుకోవాలి - ఎప్పుడూ కూడా ఏడవను, కళ్ళ నుండి అశ్రువులు కార్చను అని. ఎవరైతే సేవాధారులుగా, తండ్రి హృదయాన్ని అధిరోహించినవారిగా ఉన్నారో, వారి సాంగత్యమే చేయాలి. తమ రిజిస్టరును చాలా బాగా ఉంచుకోవాలి.

**వరదానము:- శక్తిశాలి వృత్తి ద్వారా మనసా సేవ చేసే విశ్వ కళ్యాణకారీ భవ**

విశ్వంలోని తపిస్తున్న ఆత్మలకు మార్గాన్ని చూపించేందుకు సాక్షాత్తు తండ్రి సమానంగా లైట్ హౌస్, మైట్ హౌస్‌గా అవ్వండి. ప్రతి ఆత్మకు ఏదో ఒకటి ఇవ్వాలి అన్న లక్ష్యాన్ని పెట్టుకోండి. ముక్తినైనా ఇవ్వండి లేక జీవన్ముక్తినైనా ఇవ్వండి. సర్వుల పట్ల మహాదానులుగా మరియు వరదానులుగా అవ్వండి. ఇప్పుడు తమ-తమ స్థానాల సేవనైతే చేస్తున్నారు కానీ ఒకే స్థానంలో ఉంటూ మనసా శక్తి ద్వారా వాయుమండలము, వైబ్రేషన్ల ద్వారా విశ్వ సేవను చేయండి. ఎటువంటి శక్తిశాలి వృత్తిని తయారుచేసుకోవాలంటే, దాని ద్వారా వాయుమండలము తయారవ్వాలి - అప్పుడే విశ్వ కళ్యాణకారీ ఆత్మ అని అంటారు.

**స్లోగన్:- అశరీరితనపు ఎక్సర్ సైజ్ మరియు వ్యర్థ సంకల్పాల రూపీ భోజనము యొక్క పథ్యము ద్వారా స్వయాన్ని ఆరోగ్యవంతులుగా చేసుకోండి.**

**అవ్యక్త సూచనలు**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

ఇప్పుడు మీ భాషణ యొక్క రూపురేఖలను క్రొత్తగా చేయండి. విశ్వ శాంతి గురించిన భాషణలైతే చాలానే చేసారు కానీ ఆధ్యాత్మిక జ్ఞానము, శక్తి అంటే ఏమిటి మరియు వాటికి ఆధారము ఎవరు! ఈ సత్యతను సభ్యతాపూర్వకంగా నిరూపించండి. భగవంతుని కార్యము జరుగుతూ ఉంది అని అందరూ భావించాలి. మాతలు చాలా మంచిగా కార్యమును చేస్తున్నారు - సమయమనుసారంగా ఇటువంటి ధరణిని కూడా తయారుచెయ్యవలసి వచ్చింది కానీ ఏ విధంగానైతే ఫాదర్ షోస్ సన్ (తండ్రి కొడుకును ప్రత్యక్షము చేస్తారో), అలా సన్ షోస్ ఫాదర్ అవ్వాలి (కొడుకు తండ్రిని ప్రత్యక్షము చేయాలి), అప్పుడు ప్రత్యక్షతా జెండా ఎగురవేయబడుతుంది.

29-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

**"మధురమైన పిల్లలూ - మీకు జ్ఞానము ద్వారా మంచి జాగృతి కలిగింది, మీకు మీ 84 జన్మల గురించి, నిరాకార మరియు సాకార తండ్రి గురించి తెలుసు, ఇప్పుడు మీ భ్రమించడము సమాప్తమయ్యింది"**

**ప్రశ్న:-** ఈశ్వరుడి గతి-మతి అతీతమైనది అని ఎందుకు గాయనము చేయబడింది?

**జవాబు:-** 1. ఎందుకంటే వారు ఎటువంటి మతాన్ని ఇస్తారంటే, దాని ద్వారా బ్రాహ్మణులైన మీరు అందరి నుండి అతీతముగా అయిపోతారు, మీ అందరిదీ ఏక మతము అవుతుంది. 2. అందరికీ సద్గతినిచ్చేవారు ఈశ్వరుడే. వారు పూజారుల నుండి పూజ్యులుగా చేస్తారు అందుకే వారి గతి-మతి అతీతమైనది, దీని గురించి పిల్లలైన మీరు తప్ప ఇంకెవ్వరూ అర్థము చేసుకోలేరు.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. రచయిత మరియు రచనల జ్ఞానాన్ని స్మరణ చేస్తూ సదా హర్షితముగా ఉండాలి. స్మృతి యాత్ర ద్వారా మీ పాత కర్మబంధనాలన్నింటినీ కట్ చేసి కర్మాతీత అవస్థను తయారుచేసుకోవాలి.
2. ధ్యానము, సాక్షాత్కారాలలో మాయ ఎంతగానో ప్రవేశిస్తుంది, అందుకే సంభాళించుకోవాలి, తండ్రికి సమాచారాన్ని ఇచ్చి సలహాను తీసుకోవాలి, ఎటువంటి పొరపాటు చేయకూడదు.

**వరదానము:- తమ శుభభావన ద్వారా నిర్బల ఆత్మలలో బలాన్ని నింపే సదా శక్తి స్వరూప భవ**

సేవాధారీ పిల్లల విశేషమైన సేవ - స్వయం శక్తి స్వరూపులుగా ఉండడము మరియు సర్వులను శక్తి స్వరూపులుగా చేయడము అనగా నిర్బల ఆత్మలలో బలాన్ని నింపడము, దీని కొరకు సదా శుభభావన మరియు శ్రేష్ఠ కామన స్వరూపులుగా అవ్వండి. శుభ భావన అంటే అర్థము - ఎవరి పట్లనైనా భావన ఉంచుతూ-ఉంచుతూ వారి ప్రభావంలోకి వెళ్ళిపోవడము అని కాదు. ఈ పొరపాటు చేయకండి. శుభభావన కూడా అనంతమైనదిగా ఉండాలి. ఒక్కరి పట్ల విశేషమైన భావన కూడా నష్టదాయకమైనది అందుకే అనంతములో స్థితులై నిర్బల ఆత్మలను తమకు ప్రాప్తించిన శక్తుల ఆధారంగా శక్తి స్వరూపులుగా తయారుచేయండి.

**స్లోగన్:- అలంకారము బ్రాహ్మణ జీవితము యొక్క అలంకరణ - అందుకే అలంకారులుగా అవ్వండి, దేహ-అహంకారులుగా కాదు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

కొంతమంది పిల్లలు అంటారు - మామూలుగా అయితే కోపము రాదు, కానీ ఎవరైనా అబద్ధము చెప్తే కోపము వచ్చేస్తుంది అని. వారు అబద్ధము చెప్పారు, మీరు క్రోధముతో మాట్లాడారు, మరి ఇరువురిలో రైట్ ఎవరు? కొందరు చతురతతో ఏమంటారంటే - మేము క్రోధం చేయటం లేదు, మా గొంతే పెద్దది, మాటలే అలా గట్టిగా వస్తాయి. సైన్స్ సాధనాలతో శబ్దాన్ని చిన్నదిగా, పెద్దదిగా చెయ్యగలిగినప్పుడు మరి సైలెన్స్ శక్తితో మీరు మీ మాటతీరును నెమ్మదిగా లేక గట్టిగా చెయ్యలేరా?

30-03-25 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్తబాప్‌దాదా" రివైజ్-30-11-2004 మధువనం

**"ఇప్పుడు మీ నడవడిక మరియు ముఖము ద్వారా బ్రహ్మా బాబా సమానంగా అవ్యక్త రూపాన్ని చూపించండి, సాక్షాత్కార మూర్తులుగా అవ్వండి"**

- ❖ ఈ రోజు భాగ్యవిధాత అయిన తండ్రి తమ నలువైపులా ఉన్న శ్రేష్ఠ భాగ్యవంతులైన పిల్లలను చూసి హర్షిస్తున్నారు. శ్రేష్ఠ భాగ్యము ఇప్పటి నుండే నిశ్చింత చక్రవర్తులుగా తయారుచేస్తుంది.
- ❖ ఇంత గొప్ప భాగ్యము, వారసత్వము కూడా ఉంది, చదువు మరియు పదవి కూడా ఉన్నాయి. ప్రాప్తులు కూడా అన్నీ ఉన్నాయి, కానీ నడవడిక మరియు ముఖము ద్వారా భాగ్యపు సితార మస్తకములో మెరుస్తూ కనిపించాలి, ఇప్పుడు దీనిని అదనంగా చేర్చాలి.
- ❖ ఇప్పుడు బ్రహ్మా బాబా సమానంగా అవ్యక్త రూపము కనిపించాలి అని ఇప్పుడు బాప్‌దాదా విశేషంగా నిమిత్త పిల్లలకు ఈ హోంవర్క్‌ను ఇస్తున్నారు. లక్ష్యాన్ని పక్కాగా పెట్టుకోండి – చెయ్యాల్సిందే, జరగాల్సిందే.
- ❖ ఇప్పుడు సమయము యొక్క వేగము తీవ్రంగా ముందుకు వెళ్తుంది, రచన వేగంగా ముందుకు వెళ్ళకూడదు, రచయిత వేగంగా వెళ్ళాలి. ఇప్పుడు కాస్త వేగం పెంచండి, ఇప్పుడు ఎగరండి.
- ❖ ఇప్పుడు సేవ మరియు స్వరూపము, రెండింటి వైపు అటెన్షన్ ఉండాలి. ఇప్పుడు సాక్షాత్కార మూర్తులుగా అవ్వండి. సాక్షాత్తు బ్రహ్మా బాబాగా అవ్వండి.

**వరదానము:- నమ్రత మరియు అథారిటీ యొక్క బ్యాలెన్స్ ద్వారా తండ్రిని ప్రత్యక్షం చేసే విశేష సేవాధారీ భవ**

ఎక్కడైతే బ్యాలెన్స్ ఉంటుందో అక్కడ అద్భుతము కనిపిస్తుంది. ఎప్పుడైతే మీరు నమ్రత మరియు సత్యత యొక్క అథారిటీల బ్యాలెన్సుతో ఎవరికైనా తండ్రి పరిచయాన్ని ఇస్తారో, అప్పుడు అద్భుతము కనిపిస్తుంది. ఈ రూపము ద్వారానే తండ్రిని ప్రత్యక్షం చేయాలి. మీ మాటలు స్పష్టముగా ఉండాలి, అందులో స్నేహము కూడా ఉండాలి, నమ్రత మరియు మధురత కూడా ఉండాలి, మహానత మరియు సత్యత కూడా ఉండాలి, అప్పుడే ప్రత్యక్షత జరుగుతుంది. మాట్లాడుతూ మధ్య-మధ్యలో అనుభవం చేయిస్తూ ఉండండి, తద్వారా తపనలో నిమగ్నమైన మూర్తులుగా అనుభవమవుతారు. ఇటువంటి స్వరూపముతో సేవ చేసేవారే విశేషమైన సేవాధారులు.

**స్లోగన్:- సమయానికి ఏ సాధనమైనా లేకపోయినా కానీ సాధనలో విఘ్నము కలగకూడదు.**

**<u>అవ్యక్త సూచనలు</u>**

**సత్యత మరియు సభ్యత రూపీ కల్చర్‌ను (సంస్కృతిని) అలవరచుకోండి**

కొందరేమో – కోపము వికారము కాదు, అది అస్త్రము అని భావిస్తారు. కానీ క్రోధము జ్ఞాన స్వరూప ఆత్మలకు మహాశత్రువు ఎందుకంటే అనేకుల సంబంధ-సంపర్కములోకి రావటం ద్వారా క్రోధము ప్రసిద్ధమవుతుంది, ఆ క్రోధాన్ని చూసి బాబా పేరుకు చాలా నింద వస్తుంది. అనేవారు ఇలానే అంటారు, జ్ఞాన స్వరూప ఆత్మలైన పిల్లలను చూసాము అని. అందుకే దీని అంశమాత్రాన్ని కూడా సమాప్తము చేసి సభ్యతాపూర్వకమైన వ్యవహారము చెయ్యండి.